www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 24 | జనవరి | 2025
పేజీలు 8

## రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోండి



-పేదలకు అన్యాయం జరిగితే సహించం
-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
-రోడ్డు వెడల్పు ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ బృందం

2లో

# తోపులాటలు, అరుపులు, కేకలు, నిలదీతలు







-గందరగోళానికి తెరలేపిన గ్రామసభలు
-ఏ జాబితాలోనైనా అనర్హులకే పెద్దపీట
-ఒక్క రోజులో ఆత్మీయ భరోసా కోల్పోయిన పేదలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** అరుపులు, కేకలు, తోపులాటలు, అధికారుల నిలదీతల నడుమ గ్రామసభలు గందరగోళానికి తెరతీశాయి. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి రైతు భరోసా మినహా అన్ని పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపికలో పెద్ద గందరగోళం నెలకొంది. అర్హుల కంటే అనర్హులకే పెద్దపీట వేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్దిదారుల ఎంపికపై గ్రామసభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. ఎంపిక మొత్తం అస్తవ్యస్థంగా మారడంతో ఉన్నతాధికారులు సైతం ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి. కామేపల్లి మండలం కామేపల్లి గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థి పేరు ఆత్మీయ భరోసా పథకంలో చోటు చేసుకోవడంతో ఏమి చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకున్నారు. దీనిపై గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఇదే గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి ఇందిరమ్మ ఇండ్లు రావడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. రేషన్‌కార్డుల పరిస్థితి మరింత ఘోరం. పెళ్లి కాని వారికి సైతం రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు నమోదయ్యాయని గ్రామస్తులు స్థానిక అధికారులను నిలదీశారు. మూడు రోజుల్లో జరిగిన గ్రామసభల్లో అతికొద్ది గ్రామాలు మినహాయిస్తే అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని గ్రామాల్లో ప్రజలు వర్గాలుగా విడిపోయి ఘర్షణలకు దిగారు. అధికార పార్టీకి చెందిన వారికే పెద్దపీట వేశారని విపక్షాలు

మిగతా 2లో..

## అవమానం ముగ్గురిని బలి తీసుకుంది..

-భర్తను పోలీసులు పట్టుకెళ్లారని పిల్లలను చంపి.. తాను ఉరేసుకున్న తల్లి
-నిదానపురంలో హృదయ విదారకర ఘటన



**ప్రజాపక్షం/ఖమ్మం/మధిర :** నిరుపేద కుటుంబం. కుటుంబ పోషణార్థం కుటుంబ యజమాని షేక్ బాజీ ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఏమి జరిగిందో కానీ గురువారం పోలీసులు బాజీని తీసుకెళ్లారు. ఇంటి వద్ద ఉన్న బాజీని మధిర పోలీసులు తీసుకెళ్తూ నీ భర్తను దొంగతనం కేసులో తీసుకెళ్తున్నామని నువ్వు కూడా పోలీస్ స్టేషన్‌కు రావాల్సి ఉంటుందని బాజీ సతీమణి ప్రేజాకు పోలీసులు తెలిపారు. భర్తను దొంగతనం కేసులో పోలీసులు తీసుకెళ్లడం ప్రేజా అవమానంగా భావించింది. తనను కూడా రమ్మనడాన్ని జీర్ణించుకోలేకపోయింది. తన ఇద్దరు పిల్లలు మెహక్ (4), మెనురూల్ (3)కు ఉరివేసి చంపేసింది. ఆ తర్వాత ప్రేజా (28) కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారకర ఘటన ఖమ్మంజిల్లా మధిర మండలం నిదానపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు కాని ఓ కేసులో బాజీని తీసుకెళ్లడం భార్యను కూడా రమ్మని చెప్పడం వల్లే ముగ్గురి ప్రాణాలు పోయాయని గ్రామస్తులు అంటున్నారు. పోలీసుల వైఖరి తీవ్ర చర్చనీయాంశమైంది.

# జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు




- స్థల పరిశీలన చేసిన ప్రతినిధి బృందం
- వాణిజ్య రంగం అభివృద్ధి : కూనంనేని
- జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతోంది : కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. ఈ మేరకు గురువారం జిల్లాలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసేందుకు గాను అనువైన స్థల అధ్యాయనానికి కేంద్రం నుండి ఆరుగురు సభ్యులైన ఏరో ప్లానింగ్ అధికారి అబ్దులు అజీజ్, అర్కిటెక్చర్ మొహ్మద్ సాకిబ్, ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్త, సిఎన్ఎస్ అధికారి దివాకర్, ఇంజనీర్ సి మనీష్ జోన్వాల్, ఎఫ్‌పిడి అధికారి ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ సభ్యులతో గల

మిగతా 2లో..

## జాబితాలో పేరులేదని

# అధైర్యపడొద్దు



-ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక విమర్శలు
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరామరాజ్యం ఎంతో దృఢ సంకల్పంతో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎవరు ఆధారపడుద్దని అర్హులు అయితే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన

మిగతా 2లో..

# తోపులాటలు, అరుపులు, కేకలు, నిలదీతలు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించాయి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల విషయంలో అధికార పార్టీకి చెందిన నేతలు ఏమి చెబితే అదే చేశారని ఆరోపణలు వినవచ్చాయి. భూమి కలిగిన అనేక మందికి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చోటు దక్కింది. గతంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారికి కూడా ఆ దఫా కూడా అవకాశం కల్పించడం చర్చనీయాంశమైంది.

**అర్హులకు అందని ఆత్మీయ భరోసా...**

ఆత్మీయ భరోసాకు సంబంధించి అర్హతలు ఉన్న లబ్దిదారులుగా ఎంపిక కాని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం 20 రోజులు పనిచేస్తే పేదవాడు అనే ప్రామాణికం తీసుకోవడంతో పేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు దూరమయ్యారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో చాలా మంది 19 రోజులు పనిచేసినప్పటికీ ఆత్మీయ భరోసా రాలేదు. ఈ గ్రామానికి చెందిన ఫీల్డ్ ఆఫీసర్ జాతీయ ఉపాధి హామీ పథకం హాజరులో తప్పులకు పాల్పడ్డారని జాతీయ ఉపాధి హామీ పథకంలో ఒక రోజు కూడా పనికి వెళ్లని వారికి ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేశారని గ్రామసభలో ప్రజలు నిలదీశారు. ఈ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసిన వారు 210 మంది ఉండగా ఇందులో 94 మందిని ఆత్మీయ భరోసాకు ఎంపిక చేయగా ఇందులో కొద్ది మంది అసలు జాతీయ ఉపాధి హామీ పనికి వెళ్లలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామసభలో ఈ విషయాన్ని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిలదీయగా సమాధానం చెప్పలేని పరిస్థితి. రేషన్‌కార్డుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.

**టార్గెట్‌గా మారిన పంచాయతీ కార్యదర్శులు...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి గ్రామసభల్లోనే లబ్దిదారులను ఎంపిక చేస్తామని చెప్పడం గ్రామసభల్లో మాత్రం ఎక్కడో ఎప్పుడో తయారు చేసి తీసుకు వచ్చిన జాబితాను చదివి వినిపిస్తుండడంతో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ తప్పిదాలకు కారణం గ్రామ పంచాయతీ కార్యదర్శులనే ప్రజలు దోషులుగా చూసే పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో వివిధ పథకాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లు జాబితాలో లేకపోవడం అనేక మంది అనర్హుల పేర్లు అర్హులుగా పేర్కొనడం అసలు గ్రామసభలకు సంబంధం లేకుండానే లబ్దిదారులను ఎంపిక చేయడం వివాదాలకు కారణమైంది. ఈ పథకం ప్రారంభమైతే మరింత గందరగోళ పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది మొత్తంగా గ్రామ సభలు అధికారుల తీరు లబ్దిదారుల ఎంపికపై నిరసనలకు దారితీశాయి.

# రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోండి



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఒకరిద్దరి వ్యక్తిగత స్వార్థం కోసం చేసిన రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. గురువారం ఖమ్మం త్రీటౌన్ పరిధిలోని పత్తి మార్కెట్ నుంచి ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వైపు వెళ్లే రోడ్డును సిపిఐ నాయకులతో కలిసి దండి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రోడ్డును 80 అడుగుల మేర వెడల్పు చేస్తే పేదలకు చెందిన సుమారు 50 ఇండ్లు తొలగించాల్సి వస్తుందని దీనితో పేదలు భారీగా నష్టపోతారని ఆయన తెలిపారు. ప్రకాష్‌నగర్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గం ఉన్న ఒకరిద్దరు తమ భూముల విలువ పెంచుకోవడానికో లేదా ఇతరత్రా అవసరాల రీత్యా ఈ రోడ్డు వెడల్పు ప్రతిపాదిస్తున్నారని అధికార యంత్రాంగం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీనిపై పునః పరిశీలన చేయాలని సురేష్ కోరారు. రోడ్డు వెడల్పుతో ఇండ్లను కోల్పోతున్న వారంతా నిరుపేదలని ఆ విషయాన్ని అధికారులు గుర్తెరగాలన్నారు. బలవంతం చేసి పేదలను ఇబ్బందులు పెడితే సిపిఐ సహించదని రోడ్డు వెడల్పును అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పగడాల మల్లేష్, త్రీటౌన్ ఏరియా నాయకులు బి. సత్యనారాయణ, భూక్యా రవీందర్, నామ కుమార్, సురేష్, వి. లింగయ్య, వెంకన్న, వీరన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు

(మొదటిపేజీ తరువాయి)

ఎయిర్ పోర్టు అథారిటిటీ ఆఫ్ ఇండియా ప్రతినిది బృంధం కొత్తగూడెం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా ఎంపి రామసహాయం రాఘురామిరెడ్డి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివ రావు లు ప్రతినిధి బందానికి ఎయిర్ పోర్టు ఆవశ్యతను వవరించారు. ఇక్కడి ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్ ప్రాంతాలకు అనువుగా ఉంటుందని, భద్రాద్రి కొత్తకూడెం జిల్లా పారిశ్రామిక ప్రాంతం కావడంతో మరింత వేగంగా అభివృద్ధి చెందడంతో పాటు వాణిజ్య రంగం ముందుకు దూసుకుపోతుందన్నారు. మరో ప్రక్క పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇక్కడ విమానశ్రయం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి ఒప్పించామని, గతంలో వేరే ప్రాంతంలో స్థలం చూసినప్పటికీ అది అనువుగా లేకపోవడంతో పరిస్థితి మారిందని, కానీ మరో సారి దానిపై దృష్టి సారించి విమానాశ్రయ ఏర్పాటుకు ఒప్పించామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రతినిధి బృందానికి మ్యాప్ ఆధారంగా వివరాలు తెలియజేశారు. విమానశ్రయం ఏర్పాటుకు గల మైనింగ్, అటవీ, విద్యుత్, ఇరిగేషన్ అనుకూలతలు తెలిపారు. స్థలపరిశీలిన క్షుణ్ణంగా చేసిన సభ్యులు ఫొటోలు తీసుకున్నారు. అనంతరం ఐడిఐసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవసరాన్ని వివరించారు. వాణిజ్య, పర్యాటక, పారిశ్రామిక పరిస్థితులు, అవసరాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం ఎంపి,



ఎంఎల్‌ఏ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలు పర్యటనకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం దోహదపడుతుందని చెప్పారు. అనంతరం బృందం సభ్యులు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను పరిశీలించి త్వరితగతిన నివేదకలు సమర్పిస్తామని తెలిపారు. అనంతరం వారికి శాలువాలు కప్పి మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్‌డిఓ మధు, తహశిల్దార్ పుల్లయ్య, సిపిఓ సంజీవరావు, ఎంపిటిసి ఎల్ ఎస్సీ మహేంధర్, ఆర్‌అండ్‌బి ఇఇ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తహశిల్దార్ శిరీష తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం / పాల్వంచ :** నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయమని న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి.భానుమతి అన్నారు. గురువారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, న్యాయమూర్తి జి.భానుమతి హాజరై పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు, ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ముందుగా నేతాజీ యవజన సంఘం నాయకులతో కలిసి ఆమె సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డార్టర్ సోమరాజుదొర, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నామా బుచ్చయ్య, పాల్వంచ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు, నేతాజీ యువజన సంఘం లీగల్ అడ్వైజర్ మెండు రాజమల్లు, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్, అక్బర్, ఏవి రాఘువ, ఎండి అబ్దుల్ రజాక్, జ్టాలిన్, రావూఫ్, జారే భిక్షం, ఓం ప్రకాష్, శ్రీరామ సత్యం, ఆసిఫ్, రమణ, సద్దాం, రామినాయుడు, పలు సంఘాల నాయకులు సయ్యద్ రశీద్, మంజూర్, ఎల్లారావు, డొలి శ్రీనివాస్, రామచంద్రరావు, మస్తాన్‌ఖురేషి, ఉబ్బెన శ్రీను, ఎండి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా త్వరితగతిన ఆన్లైన్లో ఎంట్రీ జరగాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయాన్ని గురువారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండలంలో జరిగిన గ్రామసభల్లో నాలుగు పథకాల దరఖాస్తుల డేటా ఎంట్రీని పరిశీలించారు. త్వరగా దరఖాస్తుదారుల వివరాలను పొందుపరిచి నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తహశీల్దార్ గంట ప్రతాప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో పేరులేదని ధైర్యపడొద్దు





(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కేశవాపురం లో 10 లక్షలు తిప్పారెడ్డిగూడెం లో 15 లక్షలు హైదర్ సాయిపేట జల్లేపల్లి జోగులపాడు సుమారు రెండు కోట్ల వ్యయంతో సీసీ రోడ్లకు మన శంకుస్థాపన చేశారు. కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, తిప్పారెడ్డిగూడెంలో 15 లక్షలతో, జల్లేపల్లి గ్రామంలో 30 లక్షలతో, హైదర్ సాయిపేట గ్రామంలో 25 లక్షలతో, పడమటితండ గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు, జోగులపాడు గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, చంద్రుతండ గ్రామంలో 13.30 లక్షలతో మహమ్మదాపురం గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తూ ఈ నెల 26న మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఎప్పటినుండో ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో లబ్ధిదారులు ఎంపికలో అధికారులను పూర్తిస్థాయిలో గ్రామాలలో సర్వే చేయించి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కానీ కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని గ్రామ సభలలో రాద్ధాంతం చేసి గొడవలు సృష్టించి లబ్ధి పొందాలనుకుంటే పొరపాటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కిందని ఆయన అన్నారు. గ్రామ సభలలో తమ పేర్లు రాలేదని ఎవరు అధైర్య పడద్దని సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. అర్హులై ఉండి పేర్లు రాకపోతే మరల దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన సూచించారు. రానున్న ఏడాది కాలంలో పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు సిసి రోడ్డు ఉంటుందని పాలేరు సమగ్ర అభివృద్ధి నా లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం.విజయ బాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, తహాసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తలకు దారి తీసిన విఎం బంజర్ గ్రామసభ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామసభ ఉద్రిక్తకలకు దారితీసింది. ఇరువర్గాలు వాదోపవాదాల మధ్య ఘర్షణ నెలకొంది. పెనుబల్లి మండలంలో నాలుగు పథకాల అమలకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న గ్రామసభలు మూడవరోజు వియ్యం బంజర్, బ్రహ్మల కుంట, పాత అగ్రహారం, సూరయ్య బంజర తండా, ఏరు గట్ల, తెలగవరం, రామచంద్రపురం, లింగగూడెం, కుప్పెనకుంట్ల, బయ్యనగూడెం గ్రామాలలో అధికారులు గ్రామసభలను నిర్వహించారు. విఎం బంజర్ గ్రామంలో పిసా కమిటీ లేకుండా ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభలు ఎలా నిర్వహిస్తారని వామపక్ష నేతలు ప్రశ్నించారు. ప్రజా పాలనలో దరఖాస్తులు, కార్యదర్శిలు, ఇతర సిబ్బంది సర్వే నిర్వహించి జాబితాని తయారు చేశారని మరలా దరఖాస్తు చేసుకోవటం ఏంటని దరఖాస్తు చేసుకున్న మొత్తానికి పథకాలు అందాలని వామపక్ష నేతలు నిలదీశారు. మరో పక్క ఆత్మీయ భరోసా జాబితాలో అర్హులకు కాకుండా అనర్హులకు జాబితాలో పేర్లు ఎలా వచ్చాయని టిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రశ్నలతో మొదలైన వాదనలు ఉద్రతలకు దారితీసింది. గ్రామ సభలో ఇరు వర్గాలుగా విడిపోయి వాదనలు తోపులాటల వరకు వెళ్ళింది. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు పథకాలు ఎలా వర్తిస్తాయని అనర్హులను జాబితాలో ఎలా చేర్చారని గ్రామ సభలు ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడడంతో బిఆర్ఎస్ నాయకులు అడ్డు తగిలారు. ఇరురువర్గాలు బాహాభాహికి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక్కసారిగా గ్రామ సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. వియ్యం బంజర్ పోలీసులు ఎస్సై కే వెంకటేష్ సర్ది చెప్పి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం అన అర్హులను జాబితాల నుండి తొలగించాలని సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఎండిఓ అన్నపూర్ణకు గ్రామస్తులు అందజేశారు.

# జాబితాలో పేర్లు లేవంటూ ఆందోళన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజాపాలన గ్రామసభల్లో గందరగోళం నెలకొంది. జాబితాలో తమ పేర్లు లేవంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇంది రమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం గ్రామస భలు నిర్వహించి ప్రాథమికంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తున్నారు. ఆ జాబితాలో అర్హుల కంటే అనర్హులు ఎక్కువగా ఉన్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గురువారం రఘు నాథపాలెం మండల పరిధిలోని బూడిదంపాడు, హర్యాతండా, కోటపా డు, మల్లేపల్లి, పాపటపల్లి, రజబ్అలీనగర్, వి. వెంకటాయపాలెం, వేప కుంట్ల, దారెడు, కామంచికల్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నాలుగు పథకాలకు సంబంధించి ప్రాథమికంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించడంతో పాటు సభలో చదివి వినిపించారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని అధికారులు తెలిపారు. గ్రామసభల వద్ద హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వి. వెంకటాయపాలెంలో జరిగిన గ్రామస భల్లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని అర్హులైన వారు ఆందోళన చెందవద్దని తెలిపారు. దరఖాస్తు చేసుకుంటే అధికా రులు విచారించి అర్హులు ఉంటే ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ సభలో ప్రత్యేకాధికారి జి. నగేష్ కుమార్, కార్యదర్శి కృష్ణ, ఏపిఏో పద్మయ్య నాయుడు, సొసైటీ వైస్ ఛైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమపథకాల అమలుగురించి ఏర్పాటుచేసిన గ్రామసభలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రం కొణిజర్లతోపా టు తనికెళ్ల, పెద్దగోపతి, గుబ్బగుర్తి, లింగగూడెం, సింగరాయపాలెం, తుమ్మలపల్లి, ఉప్పలచలక, సాలెబంజర, కొత్తకాచారం గ్రామాల్లో నిర్వ హించిన గ్రామసభలు చిన్నచిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు, రైతుభరోసా వంటి సంక్షేమపథకాలపై ప్రజలు సంతృప్తి చెంద లేదు. అర్హులైనవారికి కాకుండా అనర్హులకు సైతం పేర్లు రావడంతో కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఉపాధిహామీ పనిది నాలు కల్పించకుండా పనిదినాల ఆధారంగా ఆత్మీయభరోసా లబ్దిదారు లను ఎంపిక చేయడం పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో లబ్దిదారులను ఇంటిపేరులేకుండా చదవడం వలన కొంత గందరగోళం ఏర్పడింది. బిఆర్ఎస్ హయాంలో గత పదిసంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయకపో వడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఈ పథకాలకు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల తనికెళ్ల , కొణిజర్ల వంటి మేజర్ పంచాయతీల్లో వందల సంఖ్యలో లబ్దిదారులను గుర్తించారు కాని వీరిలో ఎంతమందికి ఇండ్లు మంజూరవుతాయనేది ప్రశ్నగానే మిగిలిపోతుంది. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఎక్కువసంఖ్యలో రేషన్ కార్డులు మంజూరు చేయాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకానికి రేషన్ కార్డు ముడిపెడుతుండటంతో దాని అవసరం పెరిగింది. ఇండ్లు, రేషన్ కార్డులు, తమకు వస్తాయోలేదోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వేంసూరు మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న సుమారు 100 కుటుంబాలు వారు ఇల్లు లేక గత రెండు నెలలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారందరికీ పట్టాలి ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీకి సంబంధం లేకుండా భూమి లేని ప్రతి ఒక్కరికి వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్‌కు సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంసూరుకు సంబంధించిన పేదలు ఎలాంటి ఇళ్ల స్థలం లేనటువంటి వాళ్ళు గత రెండు నెలలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని, వారందరికీ ప్రభుత్వం పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి, వేంసూరు సెక్రెటరీ లాల్ మహమ్మద్, గుడిసె వాసులు ఎట్ల వెంకటేశ్వర్‌రావు, సీతమ్మ , వెంకటమ్మ, ఇజ్రాయిల్, జమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

### నారాయణపురం ప్రాథమిక సహకార పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/బోనకల్:** నారాయణపురం సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సంఘం ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు తెలిపారు. మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రముఖ ఎన్ఆర్ఐ, వైద్యురాలు బత్తి నేని లలిత, బత్తినేని రేయాన్, సంఘం డైరక్టర్లతో కలిసి ఆయన గురు వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సొసైటీ అభివృద్ధిని సమిష్టి కృషితో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సొసైటీ ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగించుకొని పంటలను సమృ ద్ధిగా పండించుకోవాలని సూచించారు. రైతులు ఆర్థికంగా బలపడిన ప్పుడే గ్రామాలను అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సొసైటీ సెక్రటరీ మాధవ రపు వెంకటేశ్వర్లు, డైరక్టర్లు పోటినేని నరసింహారావు, మన్నెపల్లి వెంక టేశ్వరరావు, సూర్యదేవర సుధాకర్‌బాబు, బత్తినేని తిరపతయ్య, కరివేద హరి, కూచిపూడి మురళీ కృష్ణ, బోయపాటి మల్లికార్జున్‌రావు, రామన అప్పారావు,ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగ రంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ రూల్స్‌ను తప్పకుండా పాటించాలని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని ఇక్కడ నేర్చుకున్న విషయాలను ఇంటి వద్ద తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తెలిపి రోడ్డు భద్రతపై వారికి అవగాహన కల్పించాల న్నారు. ట్రాఫిక్ సిఐ సాంబయ్య మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పి. అశోక్‌రెడ్డి విద్యార్థులకు రోడ్డు భద్రతపై పలు అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థుల చేత ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామసభలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గత మూడు రోజుల నుండి జరుగుతున్న గ్రామసభలు గురువారంతో ముగిశాయి. మూడు రోజులు జరిగిన గ్రామ సభలో పలువురు లబ్ధిదారులు తమ పేర్లు రాలే దంటూ మరల దరఖాస్తులతో బారులు తీరారు అధికారుల ముందు. అధికారుల తీరుతో ప్రజ లు గ్రామ సభలో గందరగోళం సృష్టించారు. గత రెండు సంవత్సరాలుగా దరఖాస్తులతోనే సరిపెడుతున్నారని, ఆన్లైన్ కాలంలో కూడా ఆఫ్ లైన్ పనులు ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం మారినా అనంతరం ప్రతిదానికి సభలు పెడుతూ పనులకు దూరం చేస్తున్నారని చేతివృత్తుదారులు మండిపడుతున్నారు. తెల్ల రేషన్ కార్డుకు అర్హత లేని వారిని అర్హుల జాబితాలో చేర్చటం, వందల ఎకరాలు ఉన్న భూస్వా ములకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో పేర్లు ప్రకటించడం, పెత్తందార్లకు గులాం గిరి చేస్తూ సలాం కొట్టడం ఈ గ్రామ సభలో తమకు కనిపించిందంటూ ప్రజలు అధికారుల తీరును ఆక్షేపి స్తున్నారు. ఇంటింటి సర్వే లోనే ఆధార్ కార్డు, కరెంటు బిల్లులు తదితరాలను తీసుకొని క్షుణ్ణం గా పరిశీలించి, ఒకటికి పది సార్లు తమను ప్రశ్నించి, నొక్కి నొక్కి అడిగి తాము ఇచ్చిన సమా చారం అంతా కరెక్టేనంటూ ఒప్పుకోమని సంతకాలు కూడా చేయించుకున్నారని, ఇంత జరిగినా తాము మరలా నిరుపేదలు గానే మిగిలిపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రసాభాసగా గ్రామ సభలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని గుర్రాలపాడు, గుదిమళ్ల, ముత్తగూడెం, మంగళగూడెం, పోలేపల్లి, తల్లంపాడు, తెల్దారుపల్లి, గూడూరుపాడు గ్రామాలలో మూడోరోజు జరిగిన గ్రామస భలు రసాభాసాగానే గురువారం జరిగాయి. అర్హత ఉన్నప్పటికీ లిస్టులో తమ పేర్లు రాలే దని, అధికారులను నిలదీశారు. వారితో పాటు ఆయ గ్రామాల్లోని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం అధికారులను తూర్పారబట్టారు. ప్రభుత్వం అర్హులకు అందించే పథకాల జాబితను అధి కారులు ఇష్టారాజ్యంగా చేసి, అర్హుల అన్యాయం చేశారని మండిపడ్డారు. తల్లంపాడు, మంగళ గూడెం, ముత్తగూడెం గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసులు వారిని సముదాయిం చారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన మున్సిపల్ చైర్మన్



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఖమ్మం లో ఆయన నివాసం నందు వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ గురువారం మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూతకాని జైపాల్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శాలువా కప్పారు. అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న గ్రామసభలు గురించి చైర్మన్ జైపాల్, మంత్రి పొంగులేటికి వివరించారు. ఈ కార్యక్రమంలో బోసు మధు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల ఎంపిక పారదర్శకంగా జరగాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పథకాల ఎంపిక పారద ర్శకంగా నిర్వహించాలని డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు కోరారు. మండలం లోని పైనం పల్లి లో గురువారం జరిగిన గ్రామ సభలో పాల్గొని, స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులు నిష్ప క్షపాతంగా సర్వే చేసి నిజమైన అర్హులకు పథకాలు అందించాలని కోరారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితా పారదర్శకంగా లేదని అన్నారు. రాజకీ యాలకు తావు లేకుండా + లబ్దిదారుల కు ఇవ్వాలని కోరారు. అవసరమైతే అధికారులు రీ సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కుక్కల సామేల్, వాచేపల్లి పుల్లారెడ్డి, కుక్కల, మహేందర్, పిడమర్తి అఖిల్, కొండా రమేష్, మౌలానా, లక్మారెడి, సైదులు, మాటూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేనివారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమపథకాల అమలుగురించి నిర్వహిస్తున్న గ్రామసభలు గురువారం మండల పరిదిలోని తనికెళ్లలో గురువారం నిర్వహించారు. గ్రామసభ అనంతరం సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో పలురకాల వినతులతోకూడాని వినతిపత్రాన్ని గ్రామసభ ప్రత్యేకఅధికారి డి అబ్రహం, కన్వీనర్ బి రవికుమార్‌కు అందజేశారు. ఈసందర్భంగా తనికెళ్ల గ్రామశాఖ సిపిఐ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు మాట్లాడుతు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటిప్రాధాన్యత అసలు ఇండ్లు లేనివారికి ఇవ్వాలని అన్నారు. ఇండ్ల జాబితాలో అర్హులైన వారిపేట్ల క్రమపద్దతిలో ఉంచాలని తెలిపారు. గత ఆర్థికసంవత్సరం ఉపాధిహామిపథకం కింద కూలీలకు పనులు చూపకుండా పనిదినాలను ప్రామాణికంగా ఆత్మీయపథకం అమలు చేయండం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు పివిరావు, పిన్నం పుల్లయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కొణపర్తి విష్ణుమూర్తి, బాసా నాగరాజు, పొట్లపల్లి సీతారాములు, గుమ్మిడెల్లి రామారావు, లకావత్ రాములు, పాపిట్ల ఏసు, పొట్లపల్లి నరేష్, పొట్లపల్లి నరసింహారావు, బాణోత్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం సమాజానికి రక్షణ వలయం



**ప్రజాపక్షం/మణుగూరు:** స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన మణుగూరు ప్రెస్ క్లబ్ 2025 సభ్యులుగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష , కార్యదర్శి మరియు ట్రెజరర్‌గా పిండిగా వెంకట్, మార్తి శ్రీనివాస్ మరియు సాబీర్ పాషా లను ఎంపికైన నూతన కమిటీకి తెలుగుదేశం పార్టీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మాట్లాడుతూ విలువలు కలిగిన జర్నలిజం తోనే సమాజం మనుగడ సాధిస్తుందని, మెరుగైన సమాజం కోసం పాత్రికేయులు నిరంతరం కృషి చేయాలని, పత్రిక విలువలు వాటి విధానాలను నేటి సమాజానికి అందించి, సమాచార విజ్ఞానాన్ని తెలుసుకొని పాత్రికేయులు మరింత ముందుకు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు వట్టం నారాయణ దొర, టిఎన్టియుసి నాయకులు గల నాగభూషణం, మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మల్లీడి లోకేష్, పూర్ణ, హరి, యార్లగడ్డ రాజా, మల్లంపటి రాజేశ్వరరావు, చావా రామారావు, బచ్చల సుమేష్, వాసు పొడుతూరు రవీందర్, మహిళా నేతలు ఎస్.కె కమురునిషా బేగం, చావా శ్రీదేవి, రమా తదితర పార్టీ నేతలు కార్యకర్తలు, జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

## రోడ్లు ఆక్రమించి దుకాణాల ఏర్పాటు

**- ప్రభుత్వ స్థలంలో రూములు ఏర్పాటు చేసి వ్యాపారాలు**
**- దుకాణాలదారులకు నెలవారీ అద్దెలు చెల్లింపు**
**- రూ.లక్షలు వెచ్చించి పుట్‌ఫాత్‌లు నిర్మాణం చేసిన ప్రయోజనం శూన్యం**



**ప్రజాపక్షం / పాల్వంచ టౌన్ :** రోడ్లను ఆక్రమించి వ్యాపారులు చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పేరుతో పాల్వంచ మున్సిపాలిటీ నిధుల నుంచి లక్షల రూపాయలు వెచ్చించి పుట్‌పాత్, సర్వీసు రోడ్డు నిర్మాణం చేసినా ప్రయోజనం శూన్యంగా మారించి. పాల్వంచ పట్టణంలోని బస్టాండ్ ఎదురు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు, బస్టాండ్ ఇన్‌గేట్ దగ్గర నుంచి రాజీవ్‌గాంధీ మార్కెట్ ఏరియా కాలనీ గేట్ వరకు, నటరాజ్ సెంటర్, శాస్త్రి రోడ్ తదితర ప్రాంతాలలో భద్రాచలం రోడ్డుకు ఇరువైపులా రోడ్డు మార్జిన్‌లు ఆక్రమించి రూములు ఏర్పాటు చేసి, స్థిర దుకాణాలు ఏర్పాటు చేసుకొని పలువురు వ్యాపారాలు చేస్తున్నారు. రోడ్డుపై వ్యాపార్యాలు చేస్తున్నా, ఆయా దుకాణాల ముందు తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకున్నందుకు నెలవారీ వేల రూపాయలు అద్దెలు చెల్లిస్తున్నారు. రోడ్డు మార్జిన్‌లో తోపుడు బండ్లపై టిఫెన్ హోటళ్లు నిర్వహించే వారు నెలకు అద్దెలు చెల్లిస్తున్నట్లు సమాచారం. పుట్‌పాత్‌లు, సర్వీసు రోడ్లు ఆక్రమించి వ్యాపారులు నిర్వహిస్తుండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోడ్డు పైనే నడవాల్సిరావటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు, పోలీసులు దృష్టి పెట్టకపోవటంతో రోడ్డు మార్జిన్‌లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పుట్‌పాత్, రోడ్డు మార్జిన్‌లో ఆక్రమణలు తొలగిస్తే పుట్‌పాత్‌లు వినియోగంచుకునే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. లేదంటే లక్షల రూపాయలు వెచ్చించి పుట్‌పాత్‌లు, సర్వీసు రోడ్లు ఏర్పాటు చేసినా ప్రయోజనం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**-విద్యార్థులు సేవాభావంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**
**-బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు**









**ప్రజాపక్షం/బోనకల్:** విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు తెలిపారు. మండలంలో నారాయణపురం, చిన్నబీరవల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ దామాల పుల్లయ్యతో కలిసి ఆయన 100 మంది విద్యార్థులకు బ్యాగులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణపురం, చిన్నబీరవల్లి గ్రామాలలో తన మనవడు బత్తినేని రేయాన్ పొదుపు చేసుకున్న కొంత నగదుతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు కొనుగోలు చేసి పంపిణీ చేశామని తెలిపారు. కష్టపడి చదవితే ఎదైనా సాధించవచ్చని, చదువు ఎవరు దొంగిలించలేరని అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణతో మెలిగాలని, పొరుగు వారికి సాయపడాలని కోరారు. చదువులో రాణించి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ ఎన్ఆర్ఐ, వైద్యురాలు బత్తినేని లలిత మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలోనే తాను చదువుకున్నానని, పేద విద్యార్థుల కష్టం తనకు తెలుసు అని అన్నారు. మట్టిలోనే మణిక్యాలు ఉంటాయని, ప్రతి పేద విద్యార్థి ఒక మణిక్యమని అన్నారు. చిన్న వయస్సు నుంచే లక్ష్యాలను ఎంచుకోని కష్టపడాలని సూచించారు. ఆస్తి, అంతస్తులతో గౌరవ మర్యాదలు, కీర్తి, ప్రతిష్ట రావని, కేవలం చదువుతోనే సాధ్యమని తెలిపారు. ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ.. తాను పుట్టిన జన్మస్థలంతో పాటు జిల్లాలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ కొనియాడారు. తాత ఆలోచనతోనే బత్తినేని రాకేష్,లలితల కుమారుడు బత్తినేని రేయాన్ తన తల్లి దండ్రులు ఇచ్చిన తన పాకెట్ మనీతో స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేయడం గొప్పవిషయమని అన్నారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా ఐటీ కంపెనీలను స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో పాటు నారాయణపురం, రాయన్నపేట తదితర గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి పుట్టిపెరిగిన ఊరికి తన రుణం తీర్చుకుంటున్నాడని ప్రసంశించారు. అనంతరం బత్తినేని నాగప్రసాదరావు, బత్తినేని లలిత, రేయాన్‌లకు చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సోసైటీ సెక్రటరీ మాధవరపు వెంకటేశ్వర్లు, సోసైటీ డైరక్టర్లు పోతినేని నరసింహరావు, మాజీ సర్పంచ్ దొంతిబోయిన రమేష్, వెంకటేశ్వరరావు, మన్నెపల్లి వెంకటేశ్వరరావు, సూర్యదేవర సుధాకర్‌బాబు, బత్తినేని తిరపతయ్య, కరివేద హరి, కూచిపూడి మురళికృష్ణ, బోయపాటి మల్లికార్జున్‌రావు, రామన అప్పారావు, ఆకెన పవన్, హెచ్ఎంలు శ్రీనివాసకుమార్, నంచర్ల సుధ, జి పావని,మురళి, కూచిపూడి మురళి, మాచిబోయిన సైదులు, పివి అప్పారావు,మౌనిక, హరికృష్ణ, జ్ఞానభవాని తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లేని ఇళ్ల సర్వే

**- జాబితాలో లేని నిరుపేదలు**
**- ఎక్కువశాతం లిస్టులో అనర్హులే**
**- ఆందోళనలో నిరుపేదలు**




**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు అందని ద్రాక్షగా అయినట్లు పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వే అనంతరం తయారు చేసిన జాబితాలో ఎక్కువశాతం అనర్హుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఎకరాలు తరబడి భూమి ఉన్న వాళ్లు, స్వంత ఇల్లు ఉన్నవాళ్లు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కువశాతం ఉన్నాయని ఆరోపణలు పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఇల్లు, భూమిలేని నిరుపేదల పేర్లు లిస్టులో లేకపోవడంతో వారు ప్రజాపాలన గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో జరుగుతున్న గ్రామ సభల్లో నిరుపేదలకు న్యాయం జరుగుతుందా అని వేచి చూడాల్సిందే.

**పథకాలు అమలు నిరంతర ప్రక్రియ : ఆర్‌డిఓ రాజేంద్రగౌడ్**

ప్రభుత్వ పథకాల అమలుపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని, పథకాల అమలు ప్రక్రియ నిరంతం జరుగుతుందని కల్లూరు ఆర్‌డిఓ రాజేందర్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులపై గ్రామ సభ నిర్వహించారు. తల్లాడ పంచాయతీ స్పెషలాఫీసర్, ఎంపిడిఓ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ వనజ, ఎస్సై బి.కొండలరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా జాబ్ కార్డులు మొత్తం 1860 ఉన్నాయని, అందులో 1250 కార్డులు వినియోగంలో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో 2074 దరఖాస్తులు రాగా అందులో 419 మంది అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. అలాగే కొత్త రేషన్‌కార్డులకు 233మంది, కార్డులో పేర్లు చేర్పులు, మార్పులకు 154మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అంతేకాక రైతు భరోసా పథకానికి 2411 మంది అర్హులుగా గుర్తించటం జరిగిందన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులుగా ఉండి పేర్లు రాని వారు తిరిగి ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రాపంచాయతీ ఈఓ కృష్ణారావు, ఆర్ఐ భాస్కర్‌రావు, ఎఇఓలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో పేదలకు తీవ్ర అన్యాయం

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్**





**ప్రజాపక్షం/ములకలపల్లి:** తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ భరోసా, ఇండ్ల కాలనీ, రేషన్ కార్డ్ల లబ్దిదారుల ఎంపికలో అధికారుల నిర్లక్ష్యం అశ్రద్ధ వలన నిజమైన లబ్దిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ మండిపడ్డారు. అర్హత గల లబ్దిదారుల పేర్లు అధికారులు ప్రకటించిన లిస్ట్‌లో అసలు అయిన కడు పేదల పేర్లు ఒక్కటి కూడా రాలేదన్నారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న పేదలకు మొండి చెయ్యి చూపిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వం పెట్టిన పనికి రాని నిబంధనలు వలన ఇందిరమ్మ భరోసా 100 రోజుల పని పూర్తి చేస్తేనే అని అంశం అసంబద్ధమైనవి అని బ్రతుకు దెరువు కోసం పేదవాడు ఎక్కడ విలైన చేయదగ్గ పనిని చేసి కుటుంబాని పోషిస్తున్న వారికి 2023లో 20రోజులు ఎన్ఆర్‌జీఎస్ పనికి వెళ్ళాలని నిబంధన వలన పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ములకలపల్లిలో గ్రామ సభకి వచ్చిన ప్రజలు తీవ్రమైన ఆవేదనలో కన్నీరు మున్నీరై రోదనలతో సభ బైకాట్ చేసి గెట్ ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఆందోళన కారుల వద్దకు పాల్వంచ సిఐ వినయ్‌కుమార్, ఎంపీడీవో వచ్చి పేర్లు లేని వారిని అర్హత గల జాబితాలో నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్, సంగు సాంబ, వెంకన్న, రాఘవులు, సీతారాములు, సాయి, నాగమ్మ పాల్గొన్నారు.

## నిరసనల నడుమ ముగిసిన గ్రామసభలు

**సుర్దేపల్లిలో ఓ మహిళ పెట్రోల్ డబ్బాతో హల్చల్**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నాలుగు పథకాల కోసం ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలు మూడు రోజులుగా నిరసనలు వెల్లువెత్తాయి. జాబితా పారదర్శకంగా లేదని అధికారులను నిలదీశారు. మండలంలోని నేలకొండపల్లి, ముజ్జుగూడెం, మండ్రాజుపల్లి, పైనంపల్లి, సుర్దేపల్లి గ్రామాలలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రతీ సభలో ఆరుపులు, కేకలతో సభమారుమోగింది. నేలకొండపల్లి సభలో ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ మానిక్రావ్ లు పాల్గొని, జాబితాలను చదివారు. అర్హత ఉన్నవారికి రాలేని, అధికారుల తప్పిదం అంటూ పెద్ద ఎత్తున ఘర్షణ కు దిగారు. 153 మంది కి ఇందిరమ్మ భరోసా, 137 మందికి కొత్త రేషన్ కార్డులు, మరో 338 మంది కార్డులో యాడింగ్, ఇందిమ్మ ఇళ్లు 562 మంది ని గుర్తించారని, అదే విధంగా 43 మంది రైతులు సాగు కు యోగ్యం లేని భూములు గురించారు. కాగా జాబితా హరిగా తప్పుల తడకగా ఉందని.అర్హత లేని వారికి ఇచ్చారని అధికారులను సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు మాదాసు ఆదాం తదితరులు నిలదీశారు. పెద్ద సంఖ్యలో గ్రామ సభ కు తరలివచ్చారు. తోపులాటలు, ఆరుపులు, కేకల నడుమ సభ ను నిర్వహించారు. అదే విధంగా సుర్దేపల్లి లో వడ్లమూడి ముత్యాలు అనే మహిళ తనకు అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు రాలేదని గ్రామ సభలో నిరసన వ్యక్తం చేశారు. పెట్రోల్ డబ్బా చేత పట్టుకుని అధికారుల వద్ద తన గోడువెలుబుచ్చింది. స్థానికులు, అధికారులు అమె కు సర్ది చెప్పారు. ముజ్జుగూడెం, మండ్రాజుపల్లి గ్రామాలలో అరుపులు, కేకలతో సభమారుమోగాయి. మొత్తం మీద మూడు రోజులు గా నిరసన తో గ్రామ సభలు ముగిశాయి.

## ఆళ్లపల్లి గ్రామ సభలో రసాభాస



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో డి శ్రీను అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లపై గ్రామ సభలో స్థానిక పంచాయితీ కార్యదర్శి శిరీష వివరిస్తుండగా ఆళ్లపల్లి పంచాయితీలో ఇందిరమ్మ ఇళ్ళకి కేవలం 35 మంది ల్యాండ్ ఉన్నట్లు ప్రకటించడంతో 308 మందికి ఇండ్ల జాగలు లేవని ప్రకటించడంతో ప్రజలు ఆగ్రహానికి వ్యక్తమయ్యాయి. మాకు సర్వే చేసేటప్పుడు ల్యాండ్ దగ్గర ఫోటో కూడా తీసుకున్నారని చివరకు ల్యాండ్ లేదని గ్రామ సభలు వివరించడం ద్వారా ప్రజలు ఆగ్రహానికి గురవయ్యారు. దీంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తప్పుడు సర్వే చేసినందుకు అధికారులు మళ్లీ రీ సర్వే చేయాలని పట్టు పట్టడంతో అధికారులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులకు కొంతసేపు వాగ్వాదం జరిగింది. దీంతో స్థానిక పోలీస్ ఎస్ఐ రతీష్ ఎంట్రీతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్యపై దౌర్జన్యం చేసి నెట్టి వేయడంతో దీంతో ప్రజల ఆగ్రహించడంతో కొంత వాగ్వాదం జరిగింది. చివరకు వాగ్వాదం ముగియడంతో, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఇందిరమ్మ ఇండ్లపై రీ సర్వే చేయాలంటూ పోలీసుల జూలూం నశించాలని..ప్రజలతో కలిసి నినాదాలు చేశారు. దీంతో అధికారులు తలొగ్గి ఇందిరమ్మ ఇండ్లపై రీ సర్వే చేస్తామని హామీ ఇవ్వదంతో వివాదం సద్దు మణిగింది. అనంతరం గ్రామ సభలో రేషన్ కార్డులపై, రైతు భరోసాపై, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై చర్చిస్తుండగా గ్రామ సభలో అర్హులకి రాలేదని మళ్లీ అధికారులకు ప్రజలకు కొంతసేపు వాగ్వాదం జరిగింది. దీని పై కూడా రీ సర్వే నిర్వహిస్తామని అధికారులు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐపై చర్య తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య డిమాండ్ చేశారు. గ్రామ సభలో ఇందిర్మమ ఇండ్లపై అధికారులు తప్పుడు సర్వే చేశారని ప్రజల తరపున అధికారులను అడుగుతుంటే నాపై స్థానిక ఎస్ఐ దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకున్నాడని ప్రజల సమస్యలు ప్రజల తరుపున అడగటం అన్యాయమా అని అన్నారు. కావున ప్రజల మధ్యలో ఇలా చేయడం బాధాకరమని జిల్లా ఉన్నతి అధికారులు స్థానిక ఎస్ఐపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రామానుజవరం పంచాయతీలో కీలక గ్రామ సభ



**ప్రజాపక్షం/మణుగూరు:** స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రామానుజవరం పంచాయతీ పరిధిలోని అయోధ్య నగర్ భగత్ సింగ్ క్రీడామైదానంలో నిర్వహించిన గ్రామ సభ విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో పేదల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలుపై కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రామానుజవరం మాజీ సర్పంచ్, తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బాడిష సతీష్ మాట్లాడుతూ పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడానికి సంబంధించి, అర్హులైన వారికి వాటిని త్వరగా అందజేయాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. లబ్దిదారుల పేర్లను గ్రామ సభలో చదివి, ప్రజల ఆమోదం తీసుకోబడ్డాయన్నారు. గృహహీనులకు ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం యొక్క అమలు పట్ల సమీక్ష జరిగిందన్నారు. లబ్దిదారుల పేర్లను కూడా గ్రామ సభలో చదివి, ప్రజల ఆమోదం తీసుకోబడ్డాయన్నారు. రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం కింద, సరైన అర్హుల జాబితా తయారు చేసి, మరిన్ని రైతులకు సహాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. లబ్దిదారుల పేర్లను గ్రామ సభలో చదివి, ప్రజల ఆమోదం తీసుకోబడ్డాయన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పట్ల సమీక్ష జరిగిందన్నారు. లబ్దిదారుల పేర్లను గ్రామ సభలో చదివి, ప్రజల ఆమోదం తీసుకోబడ్డాయని తెలిపారు. 40 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో నుండి, చిట్టీల రూపంలో లబ్దిదారులను గుర్తించి, వారికి ఇంటి కేటాయింపు పట్ల పారదర్శకంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పేర్లను కూడా గ్రామ సభలో చదివి, ప్రజల ఆమోదం తీసుకోబడ్డాయన్నారు. పథకాలలో పేర్లు రాణి వారు మరల దరఖాస్తులు చేసుకోవచ్చు అని నిర్ణయించబడ్డాయన్నారు. గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని, వారు ముఖ్యంగా పథకాల అమలులో పారదర్శకత, సమానత్వం మరియు ప్రతి అర్హుడికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ప్రతిపాదించిన సలహాలు, అభ్యర్థనలను అధికారులు జ్ఞాపకం పెట్టుకుని, అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంఈఓ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శులు అశోక్ , ప్రసాద్ రెడ్డి, విజయ్ కుమార్, ఇదిరమ్మ కమిటీ సభ్యులు సాదిని సీతయ్య, కట్ట నరసయ్య, సాదిని స్వరూప, తమ్మిశెట్టి శ్రీలత, సిపిఐ కాంగ్రెస్ మిత్రపక్ష నాయకులు మాజీ ఎంపిపి యడారి రమేష్, రామానుజవరం పంచాయతీ శాఖ కార్యదర్శులు దేశాబోయిన సహదేవ, నోముల రవి, మండల మైనార్టీ నాయకులు లతీఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, తమ్మిశెట్టి సాంబా, శ్రీకాంత్, లక్ష్మ న్, గ్రామస్తులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇండ్లు ఉన్న వాళ్లకే ప్రాధాన్యత



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు మొత్తం తప్పుడు లెక్కలు చూపించారు. మొత్తం అర్హత లిస్టులో 343 పేర్లు రాగా అందులో కేవలం 35మందికి ఇండ్ల జాగలు ఉన్నట్టు తెలిపారు. 308 మందికి ఇండ్ల జాగలు లేనట్టు అధికారులు పేర్కొన్నారు. కానీ నిజానికి 308మందిలో సుమారు 250 మందికి జాగలు ఉన్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. మరి అధికారులు ఇలా తప్పుడు సర్వే ఎందుకు నిర్వహించారు అర్థం కాలేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా 35మంది జాగలు ఉండి అర్హత సాధించిన వారు. కానీ నిజానికి వీరిలో కొంత మందికి స్లాబ్ బిల్డింగులు, పట్టా భూములు ఉన్నట్టు సమాచారం. మండలంలో భూమి లేక ఇల్లు జాగా ఉండి అద్దె ఇండ్లలో ఉన్నవారు, గుడిసెలలో ఉన్న వారు ఎంఓ మంది ఉన్నారు. పాలకులు నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిసామని చెబుతుండగా ఇక్కడ అధికారులు ఇండ్లు ఉన్నవారికి, భూములు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు అర్హత జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## టిఎన్‌టియూసి, మిత్రపక్షాలకే ఎంఈఎఫ్ ఎంప్లాయిస్ మద్దతు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటిసి పిఎస్‌పిడి నందు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ టిఎన్‌టియూసి, మిత్రపక్షాలకు తమ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. సకాలంలో మంచి వేతన ఒప్పందం చేసి సమర్థవంతంగా పని చేస్తూ మళ్లీ గెలుపు దిశగా వెళ్తున్న టిఎన్‌టియూసి, మిత్రపక్షాలకే రాబోయే వేతన ఒప్పందం చేయగల సత్తా ఉందని విశ్వసిస్తూ తమ పూర్తి మద్దతు టిఎన్‌టియూసి, మిత్రపక్షాలకు ఉంటుందని వారు తెలిపారు. రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికల్లో టిఎన్‌టియూసి మిత్రపక్షాల ఘన విజయానికి తమ తోడ్పాటు ఉంటుందని అన్నారు.

## సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు 76వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు గురువారమునా డు కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డివై.పిఎం కే.శివ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ పర్సనల్ కే.ఉదయ్ కుమార్, సేవా కొఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, స్కౌంట్స్ గైడ్స్ వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో గందరగోళం

**ప్రజాపక్షం/ముదిగొండ :** నాలుగు పథకాల అమలుకు సంబంధించి ముదిగొండ మండలం లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల్లో గందరగోళం నెలకొంది. అధికారులు ప్రదర్శించిన ప్రాథమిక జాబితాలో అర్హులను కాదని అనర్హులను ఎంపిక చేసారంటూ గ్రామ సభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. గురువారం మండల పరిధిలో బాణాపురం, మాదాపురం, కమలాపురం, ముదిగొండ, మల్లన్న పాలెం, వల్లా పురం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా సంబంధించి ప్రాథమికంగా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రదర్శించారు. తరువాత గ్రామ సభల్లో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, మండల పంచాయతీ అధికారి వాల్మీకి కిషోర్, వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ ప్రసన్న కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాల్వంచ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం / పాల్వంచ :** పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కాట్ ఒలంపియాడ్ లో ప్రతిభ కనబరిచారు. డిసెంబర్ లో నిర్వహించిన కాట్ లెవల్ 2లో ఇంటర్నేషనల్ పరీక్షలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 45మంది సెలక్ట్ అయ్యారు. అందులో 5గురు విద్యార్థులు క్యాష్ అవార్డులు సాధించగా, 28మంది విద్యార్థులు మెడల్, మెరిట్ సర్టిఫికెట్స్, 17మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమ్య, ఎజీఎం జయప్రకాష్,కో ఆర్డినేటర్ వెంకట్, డీన్ మధు, సీ ఇంచార్జ్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జీవోస్ కమిటీకి మంత్రి పొంగులేటి అభినందనలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** టిఎన్‌జీవోస్ జిల్లా నూతన కమిటీకి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినంద నలు తెలిపారు. గురువారం టిఎన్‌జీవోస్ యూనియన్ ఖమ్మంజిల్లా నూతన కార్య వర్గం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలి శారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశల వారీగా పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడా నికి ఉద్యోగుల సహకారం అవసరమన్నారు. ఉద్యోగుల పెండింగ్ బకా యిలను త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. టిఎ న్‌జీవోస్ యూనియన్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. త్వరలో జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరవుతానని మంత్రి తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గానికి అభినందనలు తెలి పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్య దర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న, సహా అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జెడ్ఎస్ జైపాల్ విజయ్‌కు మార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసి డెంట్ యర్రా రమేష్, కరణ్‌సింగ్, మహిళా వైస్ ప్రెసిడెంట్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూసా చంద్రశేఖర్, ఏలూరి హరికృష్ణ, కోణార్, యాకూబ్ పాషా, మహిళా జాయింట్ సెక్రటరీ శీలం రాధికరెడ్డి, ఆర్గనైజింగ్ కార్య దర్శి పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ కార్యదర్శి యర్రమల శ్రీనివాస్, నెల్లూరి విజయ, రమణ యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్, ముఖిత్, మన్మథరావు, సైదులు, లింగమూర్తి, వీరయ్య, రుక్మారావు, మన్మథరావు, రాజ్‌కుమార్, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఫాసిస్టు విధానాలపై పోరాటం

**-ఎన్‌డి నాయకులు ఆవునూరి మధు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు విధానాలు ప్రమా దంలో ప్రజాస్వామ్యమనే అంశంపై లెనిన్‌నగర్ ఎన్‌డి కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఐఎఫ్‌టియు నాయకులు బి. వెంకన్న అధ్యక్ష తన జరిగిన సదస్సులో మధు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన సంస్థల విధ్వంసానికి బిజెపి పూనుకుంటుందని ఆరోపించారు. ఒక పక్క మతో న్మాదాన్ని మరో పక్క కార్పొరేటీకరణను బిజెపి జోడెడ్లుగా ముందుకు నడుపుతుందని ఆయన తెలిపారు. ఇప్పుడు ప్రశ్నించే వర్గాలపై దాడులు నిర్వహిస్తుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావా లన్నారు. ఈ సదస్సులో టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ఐఎఫ్




టియు జిల్లా అధ్యక్షులు ఎస్‌కె సుభాన్, ఎన్‌డి జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, నాయకులు లక్ష్మి నారాయణ, వెంకట్రామిరెడ్డి, మోహన్‌రావు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియులో వివిధ వర్గాల కార్మికులు చేరారు.

# దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచండి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పథ కాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. గురు వారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పగడాల మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబం ధించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు గడువు 24వ వరకు విధించారని దానిని పొడిగించాలని డిమాండ్ చేశారు. వార్డు సభల్లో ప్రదర్శించిన పథకాలకు సంబంధించిన జాబితాలో అర్హులైన వారి పేర్లు లేవని తెలిపారు. వేల సంఖ్యలో రేషన్‌కార్డుల కోసం దర ఖాస్తు చేసుకుంటే వందల సంఖ్యలో జాబితాలో పేర్లు వచ్చాయని ఆయన తెలిపారు. ఎంతో మంది అర్హులు ప్రభుత్వ పథకాల కోసం ఎదురు చూస్తున్నారని ప్రజల నుంచి దరఖా స్తులు అందించేందుకు గడువును పెంచా లని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాల న్నారు. పథకాలకు సంబంధించి అధికా రులు పారదర్శకంగా సర్వే నిర్వహించాల న్నారు. స్థలం ఉండి ఇల్లు లేని ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వం అందించే ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని వారందరికీ లబ్ది చేకూ ర్చాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరా టాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 14, 15 డివిజన్ల కార్యదర్శులు ప్రతానపు రామ నాథం, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, ముద్రబోయిన అప్పారావు, చాగంటి వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, చింతకాయల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పద్మవ్యూహంలో పంచాయతీ కార్యదర్శులు

**-లబ్ధిదారుల ఎంపికలో కీలకపాత్ర పంచాయతీ కార్యదర్శులదే**
**-గ్రామ సభలలో పంచాయతీ కార్యదర్శులను, అధికారులను నిలదీస్తున్న ప్రజలు**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలో సర్పంచుల పదవీకాలం అదే సమయంలో ముగియటంతో ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులతో గ్రామపంచా యతీలో నిధులు లేక అప్పులు చేసి గ్రామ పంచాయతీల పరిపాలన వారి భుజస్తంభాల పై వేసుకొని నడిపించారు. సర్పంచుల పదవీకాలం ముగిసే సమయంలో గ్రామాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామ పంచాయతీలో నిధులు లేక పైపులైన్లు మరమ్మత్తుల కోసం ఎలక్ట్రి కల్ షాపులలో అప్పులు చేసి విద్యుత్ మోటార్లు కరెంటు వైర్లు పైపులు గ్రామాల్లో నీటి సరఫరాకు అవసరమగు పరికరాలను తెచ్చి గ్రామపం చాయతీలో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపారు. అనంతరం సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన భారీ వర్షాలకు రోడ్లు సైడ్ కాల వలు తాగునీరు అందించే బావులు మిషన్ భగీరథ పైపులు పూర్తిగా ధ్వంసం కావడంతో ఎన్నో ఇబ్బందులు పడి వాటిని మరమ్మతులు చేయించి బిల్లులు చెల్లించే సమయంలో ఖమ్మం జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టారు. పోయినవారికి బిల్లులు రాక వచ్చిన వారికి గ్రామాలపై అవగాహన లేక పూర్తిగా అస్తవ్యస్తంగా గ్రామ పంచా యతీలు మారాయి ఇటీవల ఇంటింటి సమగ్ర సర్వే పేరుతో అప్పటి నుండి ఇప్పటివరకు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం గ్రామా లలో సర్వేలు చేయించింది. ఇప్పుడు అసలు సమస్య మొదలైంది తెలం గాణ ప్రభుత్వం ఈనెల 26న నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న సమయంలో లబ్ధిదారులు ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. గ్రామాల్లో ప్రతి సమస్యకు సమాధానం చెప్పవలసిన పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఎంపికలో పంచా యతీ కార్యదర్శులు మౌనం వహిస్తున్నారు. జనవరి 26న పూర్తిస్థాయి లబ్ధిదారుల లిస్టు ఎంపిక చేస్తే పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి గంద రగోళంగా ఉండొచ్చు వారు గ్రామాల్లో తిరిగే పరిస్థితి ఉండదు. ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా చూస్తే పంచాయతీ కార్యదర్శులు పద్మవ్యూహం నుంచి బయటపడిన వారు అవుతారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు




**ప్రజాపక్షం/వైరా:** ప్రజాపాలన గ్రామసభ లు వైరా మున్సిపాలిటీ, వైరా మండలంలో మూడు రోజులపాటు ప్రశాంతంగా కొనసా గాయి. అక్కడక్కడ స్వల్ప ఆరోపణలు తప్ప ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. దీంతో పోలీస్, ఇతర శాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9,15,16,17,18,19,20 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. 19,20 వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ మున్సిపాల్ కమీష నర్ చింతా వేణుతో కలిసి పాల్గొన్నారు. మిగతా అన్ని వార్డుల్లో ప్రతి గ్రామసభ వద్దకు కమీషనర్ చింతా వేణు వెళ్లి పర్యవేక్షిస్తూ ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ గ్రామసభలు కొనసాగే విధంగా కృషి చేశారు. వైరా మండలంలో గురువారం జరిగిన గ్రామసభలు ప్రశాంతంగానే ముగించాలి అని చెప్పవచ్చును. విప్పలమడక, తాటిపూడి గ్రామాల్లో కొద్దిసేపు వాదోపవాదాలు జరిగినప్పటికి ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభ




**ప్రజాపక్షం/అశ్వాపురం:** అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు చేరువయ్యే విధంగా ప్రభుత్వం ప్రజల వద్దకే వస్తూ సంక్షేమ పథకాలు చేరువ ఏ విధంగా చేస్తుందని ప్రజాపాలన ప్రత్యేక అధికారి వరప్రసాద్ అన్నారు. ఈసంద ర్భంగా అశ్వాపురం గ్రామ పంచాయితీ పరిధిలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నాలుగు పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అనంతరం గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, నూతన రేషన్ కార్డులు మార్పులు చేర్పులు, ఇందిరమ్మ ఆత్మీ భరోసా, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలలో అర్హుల జాబితాను ప్రకటించారు. లబ్దిదారుల పేర్లు విష యమై సభలో గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు ప్రజాపాలన అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈకార్యక్రమంలో ఏపీవో సీతారామయ్య, అశ్వాపురం పంచాయితీ కార్యదర్శి మల్లేశం, ఎస్‌ఐ తిరుపతిరావు, పలు శాఖ అధికారులు ఇందిరమ్మ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకేనా..

**ప్రజాపక్షం/కారేపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ప్రజలక లేక కాంగ్రెస్ కార్య కర్తలక అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోత్ తేజనాయక్ ప్రశ్ని స్తున్నారు. సింగరేణి మండల పరిధిలో జరుగుతున్న గ్రామ సభల్లోనూ ప్రజా పాలన అందాల్సిన సంక్షేమ పథకాలు దళార్లు పైరవీకారుల చేతులతో కీలు బొమ్మగా ప్రజాపాలన మారిందన్నారు. సంక్షేమం పథకాలు ఇందిర్మమ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరిలో నిజమైన లబ్దిదారులకు అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా పథ కాలు అమలు కార్యక్రమంలో అర్హులకు మాత్రమే ఇవ్వాలని వీటి మంజూరిలో రాజకీయ జోక్యం ఉండరాదని తెలిపారు. సంక్షేమ పథకాలు జాప్యం జరిగితే రాబోయే గ్రామ స్థానిక ఎన్ని కలు ప్రజలు గణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# నేడు ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మం రీజి యన్ జనరల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఖమ్మం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో జరుగు తుందని ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపాక వెంకటేశ్వర్లు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాటి అప్పారావు, యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్ రావు, తమ్మినేని రామారావు పాల్గొంటారని ఆయన తెలిపారు. రీజియన్ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి కౌన్సిల్‌లో చర్చించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నా ఆర్టిసి ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

# అర్హులకు మొండిచెయ్యి.. అనర్హులకు పెద్దపీట



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండలంలో జరి గిన ప్రజాపాలన గ్రామసభ గురువారం తో ముగియటంతో చివరి రోజు మండల కేంద్ర మైన దమ్మపేటలో ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో సుమారు 2000 మందిని గ్రామసభలో పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. మండలం మొత్తం కూడా గ్రామ సభలు రసాభాసగా సాగాయి. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో వచ్చిన ప్రజలు కనీసం సరైన టెంట్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో వచ్చిన ప్రజలలో సగం మంది ఎండలో నిలబడి త్రాగటానికి కూడా మంచి నీరు లేక ఇబందులకు గురి అయ్యారు. గ్రామం సభ మొత్తం కూడా మండల కేంద్రంలో రసాభాసాగా సాగింది. ఒకానొక సమయంలో ప్రజలు గ్రామ సభని జరగకుండా అధికారులను అడ్డుకున్నారు. అక్కడే అందుబాటులో ఉన్న ఎస్‌ఐ సాయి కిషోర్ రెడ్డి, అధికారులు కలిపించుకొని వాగ్వాదానికి దిగిన నాయకులను సము దాయించటంతో మరల గ్రామసభ సజావుగా సాగింది. గ్రామ సభలో ఇచ్చిన నివేదికలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వచ్చినటువంటి వారిలో చాలామంది అనర్హులు ఉన్నారు అని ఇదే విధంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు జారీ చేయడం జరిగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కలలో అధికార పార్టీకి గడ్డుకాలం అని ఎదురుదెబ్బ తగలటం తప్పదని మూల్యం తప్పకుండా చెల్లించుకుంటారు అని ప్రజలు తెలియజేశారు.

# గ్రామ సభల్లో ప్రజల నిరసనలు




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు అమలుకోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు మూడవ రోజు గురువారం కూడా ప్రజల నిరసనలు, నిలదీతతో ముగిశాయి. నారాయణపురం గ్రామంలో లబ్ధిదారుల ఎంపికపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హులను ఎంపిక చేసి అర్హులకు అన్యాయం చేశారంటూ మండిపడ్డారు. ధనవంతులు, కాంగ్రెస్ సానుభూతిపరులు, బంధువులు, స్నేహితులకే సంక్షేమ పథకాలు కేటాయించి అసలైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిదంటూ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మంత్రులు మాత్రం నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతనిస్తామంటూ ప్రకటనలు చేస్తున్నా అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని నిలదీశారు. అధికారులను ఒక్కసారిగా ప్రజలు నిలదీయటంతో కార్యదర్శి మహేశ్వరి కన్నీరు పెట్టుకున్నారు. అక్కడ ఉన్న ఎస్సై శ్రీరామ్మూర్తి పోలీస్ సిబ్బంది ఆందోళనకారులకు సర్ధిచెప్పటంతో సదుమణిగింది. ములకలపల్లి మండలంలోను లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారంటూ గ్రామసభను బైకాట్ చేశారు. గ్రామ సభ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాలేదని, ఇతర పథకాలకు నిబంధనలతో కోత పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా సమాచారం తెలుసుకున్న ఎంపిడిఓ రేవతి, సిఐ వినయ్‌కుమార్ అర్హులందరికీ పథకాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళనను విరమించారు.

**- ములకలపల్లి గ్రామసభలో ధర్నా చేసిన ప్రజలు**



**అర్హులందరికీ సంక్షేమ పథకాలు...**

జాబితాలో పేర్లు లేకున్నా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరవుతాయని డిఆర్‌డిఏ పిడి విద్యాచందన స్పష్టం చేశారు. పేదలు ఎవరూ అధైర్యపడవద్దని కోరారు. మండలంలోని నారంవారిగూడెం కాలనీ ప్రజాపాలన గ్రామసభలో గురువారం ఆమె పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులకు అన్యాయం జరగకూడదనే గ్రామ సభల ద్వారా అనర్హులను గుర్తించి తొలగిస్తున్నామని, ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాల మేరకు అనర్హులను తొలగించటం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎఓ శివరాంప్రసాద్, ఎంపిఓ సోయం ప్రసాదరావు, ఈజిఎస్ ఎపిఓ రామచంద్రరావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల**



**ప్రజాపక్షం/చింతకాని :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం చింతకాని మండలం నాగులవంచలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం క్రింద మంజూరైన సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పదేళ్ల కేసిఆర్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణ నేడు లక్షల కోట్ల అప్పులతో లోటు బడ్జెట్ తోఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉద్యోగులకు మొదటి తారీకే జీతాలు ఇస్తుందన్నారు.పేపర్ లీకేజిలతో విద్యార్థుల ప్రాణాలతో కేసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడితే తొలి ఏడాదిలో 56వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పదేళ్లలో గ్రామాల్లో కనీసం పది ఇళ్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బారాస నాయకులు నేడు గ్రామ సభల్లో మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, వీరభద్రం, ఆలస్యం బసవయ్య, ముత్తిన్ని వెంకటేశ్వర్లు, గ్రామస్థులు వంకాయలపాటి సత్యనారాయణ, ఏటుకూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అందని ద్రాక్షగా ప్రభుత్వ పథకాలు

**-అర్హత ఉన్నా ఇందిరమ్మ ఇంటి జాబితాలో అనర్హులు**
**-నిద్రమత్తులో సర్వే చేసిన అధికారులు**
**-సంక్షేమానికి దూరమవుతున్న యువజంటలు**
**-గత లబ్ధిదారులలో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలి**



**ప్రజాపక్షం/బోనకల్:** అర్హులకు అందని ద్రాక్షగా ప్రభుత్వ పథకాలు మారాయని, నిద్రమత్తులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేశారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు అధికారులు తీరుతో అభాసుపాలు అవుతున్నాయని అన్నారు. నిద్రమత్తులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేసి అర్హులను ఈ పథకానికి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత స్థలం ఉండి అర్హత ఉన్న లబ్దిదారుల పత్రాలను, స్థలాలను పరిశీలించి, సమాచారాన్ని సేకరించిన అధికారులు చివరికి ఆ నివేదికను అర్హుల జాబితాలో చేర్చలేదని అన్నారు. దీంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం అర్హత ఉన్న 500 మంది లబ్దిదారులకు స్వంత ఇంటి జాగా ఉన్నవారికి ఇల్లుకట్టుబడి పత్రాలను అందజేసిందని తెలిపారు. వీరందరూ పాత ఇళ్లను, రేకుల షెడ్లు, పూరిళ్లను తొలగించుకొని కొందరూ, బేస్‌మెంట్ వరకు మాత్రమే పూర్తి చేసుకోని మరికొందరూ ఇళ్లలేని నిరాశ్రయులుగా మారారన్నారు. ఇప్పటి ప్రభుత్వం వారిలో నిజమైన అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డులు వస్తాయిని వెయ్యి ఆశలతో ఎదురుచూసిన యువజంటలకు నిరాశ మిగిలిందని ఆరోపించారు. రేషన్‌కార్డులలో అనర్హుల చేర్చి అర్హులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. గ్రామ సభలల్లో స్వయంగా మండల ప్రత్యేక అధికారే కడారి విజయ్‌భాస్కర్ సాంకేతిక లోపాల కారణంగా అర్హుల పేర్లు పొందుపర్చలేకపోయామని ఒప్పుకోవడంలో ఎంత డొల్లతనం కన్పిస్తుందో అర్థమవుతుందని అన్నారు. పథకాలు నిరంతర ప్రక్రియ అనేది ప్రజలను మభ్యపెడుతూ కంటితుడుపు మాటలేనని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ పాల్గొన్నారు.

## గ్రామసభల్లో అధికారులను నిలదీసిన ప్రజలు



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండలంలో ఆఖరి రోజు జరిగిన గ్రామ సభల్లో అర్హులైన వారికి రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు ఇవ్వరని అధికారులపై ప్రజలు మండిపడ్డారు.అర్హులైన వారు మళ్లి అధికారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించగా గత పదేళ్ల నుంచి రేసన్ కార్డులు ఇవ్వటం లేదని తాము చనిపోయాక రేషన్ కార్డులు ఇస్తారాంటూ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో ఉన్న వారే కాకుండా గ్రామంలో భూమి లేని నిరుపేదలు ఉన్నారని ఉపాధిహామీ పని చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయపోవడం తగదిన భూమి లేని పేదలందరికి రూ. 12 వేలు ఇవ్వాలని పలువురు నాయకులు అధికారులను కోరారు.ఆఖరి రోజు పందిళ్లపల్లి, జగన్నాధపురం, తిరుమలాపురం, రాఘవాపురం, రామకృష్ణాపురం , నాగిలిగొండ గ్రామసభలు ప్రశాంతంగా ముగిసాయి. ఆయా గ్రామసభల్లో చింతకాని తహసీల్దార్ అనంతరాజు, ఎంపీడీవో రామయ్య, డీటీ వీరభద్రునాయక్, ఏవో మానస, విజయారాజు, శివమ్మ, పంచాయతీ కార్యదర్శులు, గిర్ధావర్‌లు రఘు, జయకృష్ణ పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామసభలు



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలంలో 3 రోజులపాటు జరిగిన గ్రామసభలు గురువారంతో ముగిశాయి. మూడో రోజు మండలంలోని 9 పంచాయతీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పలుచోట్ల అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేదంటూ కొంతమంది ఆవేదనవ యక్తం చేశారు. మండలంలో కొన్నిచోట్ల గ్రామసభలు ప్రశాంతంగా ముగిసినప్పటికి, మరికొన్ని చోట్ల ఆందోళన మధ్య గ్రామసభలు ముగిశాయి. గత ప్రభుత్వంలో కూడా అన్ని లబ్ది పొందిన వారికే ఈసారి కూడా అర్హుల జాబితాలో పేర్లు వచ్చాయని కొంతమంది ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అర్హుల జాబితాలోపేర్లు రానటువంటి వారు మరొకసారి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పడంతో కొంతమేరకు ఆందోళనలు సద్దుమనిగాయి. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చలపతి రావు, తహశీల్దార్ కెఆర్‌కెవి.ప్సాద్, ఎంపివో శ్రీనివాసరావు, ఏవో రాకేష్, ఆర్ఐలు శివకృష్ణ, శంకర్, ఏఈవోలు నవ్య, లత, పవన్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం





**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలంలోని కృష్ణాపురం మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటనం కలకలం రేపింది. వివరాలిలా ఉన్నాయి. బోనకల్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన చల్లా మహేశ్వరరావు(16) అనే ఇంటర్ విద్యార్థి సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి తిరిగి బుధవారం మధ్యాహ్నం కళాశాలకు వచ్చాడు. సాయంత్రం నుండి విద్యార్థి కనిపించకపోవటంతో కళాశాల యాజమాన్యం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రుగొండలో గ్రామ సభలో రసాభాస

**-లబ్దిదారుల ఎంపికలో అధికారుల వైఫల్యం**



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చంద్రుగొండ రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ రచ్చ రచ్చ అయింది. గురువారం ఎంపీడీవో అశోక్ అధ్యక్షన జరిగిన గ్రామ సభలో సంక్షేమ పథకాల జాబితా అధికారులు చదివి వినిపించగానే గ్రామ సభలో నిరుపేదలు ఆందోళనకు దిగారు. అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను ఎంపిక చేశారని, అర్హులైన లబ్దిదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సముదాయించి శాంతింపజేశారు. ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారికి కూడా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో ఆంత్రం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో గ్రామస్తులు శాంతించారు. బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి కొణకండ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారుల ఎంపికలో అధికారులు విఫలమయ్యారని ఆందోళనకు దిగారు.

## గ్రామసభలకు సహకరించిన వారికి ధన్యవాదాలు

**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకండగా చేపట్టిన సంక్షేమ పథకాలు అమలులో భాగంగా వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు పోలీసులకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో జరిగిన గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించుకోవడం జరిగిందని, ఈ గ్రామసభల్లో ప్రజలు వారి దరఖాస్తులను అందించడం వాటిని నమోదు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా ప్రజలు గ్రామభల నిర్వహణకు అందించిన తోడ్పాటుకు ధన్యవాదాలు అని కమీషనర్ చింతా అన్నారు.

# నగరాలకు దీటుగా కొత్తగూడెం పట్టణాభివృద్ధి

-కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం దశ మారబోతోంది..
-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని
-మున్సిపాలిటీలో రూ.6.32 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** నగరాలు, మహానగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి ఆవాస ప్రాంతంగా తీర్చి సిద్ధేందుకు కృషి జరుగుతోందని కొత్త గూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్త గూడెం మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డుల్లో రూ.6.32 కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం, గిరిజన పల్లెలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితికి తావివ్వబోమన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, నూతన పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు బాటలుపడతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగుపడిందని, అందుకు సంబందించిన పనుల వేగవంతం కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మోరే రూప, నీలావతి, మమతా, ఉమారాణి, శ్రీవల్లి, సత్యభామ, భండారి, వనజ, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణా చారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పల్లపోతు సాయి, అబిద్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, జె.గట్టయ్య, నేరెళ్ల రమేష్, ధనలక్ష్మి, గడ్డం ప్రభాకర్, శ్రీనివాస్, రాకేష్, ఇర్ఫాన్, కిశోర్, యాకూబ్ పాల్గొన్నారు.

# రైతుకు చేయూతనందించేందుకు కృషి

-రూ. 3,390 కోట్ల వ్యాపార లావాదేవీలు
-రూ. 8.50 కోట్లు లాభం
-డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సహకార సంఘాలను అభివృద్ధి చేసి రైతులకు చేయూతనందించేందుకు కృషి చేస్తున్నట్లు ఖమ్మం కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. డిసిసిబి ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 31 వరకు రూ.3,390 కోట్ల వ్యాపార లావాదేవీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గురువారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్యాంక్ సిఈవో ఎన్. వెంకట ఆదిత్యతో కలిసి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడారు. 2024 మార్చి 31 వరకు రూ.1144 కోట్లు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించగా, 2024 డిసెంబర్ 31 వరకు రూ.1247 కోట్ల వ్యాపారం నిర్వహించినట్లు తెలిపారు. రూ.103 కోట్ల మేర వ్యాపారం పెరిగినట్లు తెలిపారు. అదేవిధంగా 2024 మార్చి 31 వరకు రూ.1840 కోట్ల రుణాలు బ్యాంక్ ద్వారా అందించగా 2024 డిసెంబర్ 31 వరకు రూ.2143 కోట్ల రుణాలు అందించినట్లు రూ. 303 కోట్ల రుణాలు అదనంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. మొత్తం డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యాపారం, రుణాలు మొత్తం కలిపి రూ. 2024 మార్చి 31కు ముందు రూ.2984 కోట్లు ఉండగా 2024 డిసెంబర్ 31 వరకు రూ.3,390 కోట్లకు పెరిగిందన్నారు. రూ.404 కోట్ల మేర వ్యాపార లావాదేవీలు పెరిగాయని వారు తెలిపారు. అందులో రూ. 184 కోట్ల మేర బంగారు రుణాలు కూడా ఉన్నాయన్నారు. ప్రమాద బీమా రెండు లక్షలకు సంబంధించి గతంలో ఒక్కో రైతుకు రూ. 19ల చొప్పున 1.27 లక్షల మంది రైతులకు గతంలో రూ. 24 లక్షలు చెల్లించామన్నారు. ఇప్పుడు బీమా ప్రీమియాన్ని రూ. 19 నుంచి రూ. 14లకు తగ్గించి బ్యాంకుకు లాభం చేకూర్చినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.16.70లక్షలు రైతుల ప్రమాద బీమాకు బ్యాంకు తరుపున చెల్లించినట్లు వారు తెలిపారు. రైతుల రుణమాఫీకి సంబంధించి నాలుగు విడతల్లో 77,750 మంది రైతులకు రూ.326 కోట్ల రుణమాఫీ చేసినట్లు వారు తెలిపారు. 2024 డిసెంబర్ 31 వరకు బ్యాంక్ రూ.8.50 కోట్ల మేర లాభాల్లో ఉందని మరో మూడు నెలల కాలంలో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రూ. 70 కోట్ల మేర రుణాలను రికవరీ చేయాల్సి ఉందని తెలిపారు. సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు చేయూత నందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. సొసైటీల ఆధ్వర్యంలో డెయిరీ ఫాంలను ఏర్పాటు చేసి రైతులకు గేదెల కొనుగోలుకు రుణాలు అందించి అట్టి గేదెలను సొసైటీ డెయిరీ ఫాంలకు అనుసంధానం చేసి రైతులకు లాభం చేకూర్చేలా ప్రణాళికలు చేస్తున్నట్లు వారు తెలిపారు. కౌలు రైతులకు కూడా సహకార సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిసిసిబి ఆధ్వర్యంలో చెరువుమాధారం, కరుణగిరి, కందుకూరు, అడసర్లపాడు గ్రామాల్లో నూతన బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో బ్యాంకును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రైతులకు చేయూతనిచ్చేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతి నిత్యం బ్యాంకు అధికారులను, పాలక వర్గాన్ని అప్రమత్తం చేస్తూ ఎటువంటి తప్పిదాలు తావులేకుండా ఉండేలా పర్యవేక్షిస్తున్నారన్నారు. బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తున్న పాలక వర్గ సభ్యులకు, అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మంచు దుప్పటి



రెండు రోజులుగా ఉమ్మడి జిల్లాల్లో మంచు దుప్పటిలా కప్పేస్తుంది. తొమ్మిది గంటల వరకు మనిషికి మనిషి కన్పించే పరిస్థితి లేదు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధ, గురు వారాల్లో పది గంటల వరకు మంచు తెరిపి ఇవ్వకపోవడంతో విద్యార్థులు వివిధ కార్యాలయాలకు వెళ్లే వారు, దైనందిన కార్యక్రమాలకు వెళ్లే ప్రజలకు తీవ్ర అంతరాయం కలిగింది.

-ప్రజాపక్షం/ఖమ్మం

## నేడు, రేపు మంత్రి తుమ్మల పర్యటన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 24, 25న రెండు రోజుల పాటు ఖమ్మం నగరంలో పర్యటించనున్నారు. ఈనెల 24న ఉదయం 9.30 గంటలకు ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ బాలపేటలో బల్లేపల్లి నుండి బాలపేట వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు. ఈనెల 25న ఉదయం 11 గంటలకు ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ అల్లిపురంలో అల్లిపురం నుండి రామకృష్ణాపురం వరకు, అల్లిపురం వరకు జంగాల కాలనీ వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.

## 25న రెవెన్యూ మేళా

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు ఈనెల 25న శనివారం రెవెన్యూ మేళా నిర్వహిస్తున్నట్లు ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఇంటి పన్ను, పంపు పన్నుకు సంబంధించి ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ తప్పుల సవరణ, ఇంటి నెంబర్ సవరణ, ఇంటి పన్ను నమోదులో తప్పులు, ఇంటి పన్ను ఎక్కువగా ఉన్న వారి సమస్యల పరిష్కారం, డబుల్ ఇంటి నెంబర్ నమోదు చేసిన వారి సమస్యల పరిష్కారం, పంపు పన్నులో సమస్యల పరిష్కారం తదితర సమస్యలపై ఈ మేళాలో దరఖాస్తులు తీసుకుని వాటిని ఏడు రోజుల్లో పరిష్కరించేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ఖమ్మం నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇరుకు స్థలం.. అధిక జనం

-కిక్కిరిసిన గ్రామసభ



**ప్రజాపక్షం/భద్రాచలం :** నాలుగు పథకాల అర్హుల జాబితాను చదివి వినిపిం చేందుకు స్థానిక గ్రామపం చాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో స్థలం సరిపోలేదు. కేవలం 200 మంది పట్టే ప్రదేశంలో పట్టణానికి చెందిన అందరికీ జిపి ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేశారు. దరఖాస్తులు చేసుకున్న వారితో పాటు కొత్తగా దరఖాస్తులు సమర్పించేందుకు కూడా భారీ జనం తరలివచ్చారు. గ్రామసభ 23వ తేది జరుగనుందని నాలుగు రోజుల ముందు నుండే మైక్‌ద్వారా ప్రచారం చేయడంతో ఎంతో ప్రాధ్యాతం ఉందని జనం తండోపతండాలుగా చేరుకున్నారు. మరో ప్రక్క అదే ప్రదేశంలో నూతన దరఖాస్తులు స్వీకరించే కౌంటర్లు కూడా ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రదేశంలో సరిపోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలో మార్కెట్ యార్డ్ వంటి విశాలమైన ప్రదేశం ఉన్నప్పటికీ అధికారులు జనాభాకు అనుగుణంగా నిర్ణయం తీసుకోక పోవడం శోచనీయం అంటూ పలువురు విమర్శించారు. అంతే కాకుండా వేలాది మంది అర్హుల జాబితాలో ఉండటంతో ఆ పేర్లను చదివి వినిపించేందుకు చాలా సమయం పట్టింది. పట్టణానికి చెందిన అందరికీ ఒకే దగ్గర కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో వార్డుల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేస్తే ఇబ్బంది లేకుండా ఉండేదని అక్కడికి వచ్చిన పలువురు బాహాటంగానే చర్చించుకున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు..
## ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- ప్రజాపాలన దరఖాస్తులు ఏమైనట్లు..?
- ఆరు గ్యారేంటీలు అమలు సంగతేంటి..?



**ప్రజాపక్షం/భద్రాచలం :** వందరోజుల్లు ఆరు గ్యాంరెంటీలు అమలు చేస్తామని ఏడాది పాటు కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి సరికాదని, అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించే గ్రామపంచాయితీ ముందు ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రజాపాలన పేరుతో గతంలో వేలాది దరఖాస్తులు తీసుకున్నారని, అవి ఇప్పుడు ఏమైనట్లో తెలిపాలన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసి వికలాంగులు, వితంతువులకు పెంచి ఇవ్వాలని, మొదట్లో చెప్పినట్లు రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి నిధులతో పాటు తులంబంగారం ఇవ్వాలని, స్థలంలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని, సర్వేలతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని, ఇచ్చిన వాగ్ధానాలకు కట్టుబడి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రేపాక పూర్ణ చంద్రరావు, కోలా రాజు, గుంజ ఏడు కొండలు, బత్తుల నర్సింహులు, సూరిబాబు, నాగేశ్వరరావు, డానియేల్ ప్రదీప్, రవికిషోర్, చంచర్ల రాజు, కొలిపాక శివ, రాఘవ, కావూరి సీతా మహాలక్ష్మి , పూజల లక్ష్మి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.